




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 8 మే 2025 పేజీలు 8


డిఫెన్స్, స్పేస్ రంగాల్లో...

## అగ్రగామి రాష్ట్రం

- సీఎంతో దేశీయ రక్షణ, అంతరిక్ష రంగాల సలహాదారుల సమావేశం
- దేశ రక్షణ రంగ అభివృద్ధికి కీలక మలుపు
- విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్

2



# మట్టిలో మాణిక్యాలు

- కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో పరీక్షా ఫలితాలు
- నీట్‌లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతాం
- విద్యార్థుల ఉత్తమ ప్రతిభకు గుర్తింపే నగదు పురస్కారాలు
- విజయాలు తమవే అని నిరూపించిన గిరిజన విద్యార్థులు
- మంత్రులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మిడి సంధ్యారాణి



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్:** విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. తుమ్మల పల్లి కళాక్షేత్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబ రచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు

2లో

నూతన పారిశ్రామిక

# విప్లవం మొదలైంది



- ఉద్యోగం ఇవ్వడం కాదు.. ఉద్యోగాలిచ్చే స్థాయికి రాష్ట్ర యువత ఎదగాలనే సీఎం ఆలోచనలను సాకారం చేస్తాం....
- పామర్రులో రూ.11.26కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన ఎంఎస్ ఎంఇ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన
- గేట్ వే ఆఫ్ అమరావతిగా మచిలీపట్నం పోర్టు
- రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

వివరాలు 2లో



- కేంద్ర ప్రభుత్వం, అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాలు పంపిణీ
- ఎంపీ కేశినేని చొరవతో 193మందికి ఉపకరణాలు అందజేత
- ఉపకరణాలు పంపిణీ చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- తడిచిన ధాన్యం కొనుగోలు పై కలెక్టర్ లక్ష్మీశకి ఫోన్ చేసిన ఎంపీ కేశినేని శివనాథ్

విభిన్న ప్రతిభావంతులందరికీ

# ఉపకరణాలు

**నందిగామ, మే 7, మేజర్ న్యూస్ :** పట్టణం కెవిఆర్ కళాశాలలో బుధవారం నందిగామ నియోజకవర్గం 4 మండలాలు, నంది గామ పట్టణానికి చెందిన 167 దివ్యాంగుల లబ్ధిదారులకు ము న్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, జనసేన పార్టీ సమన్వ యకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు,అధికారులు మరియు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ట్రై సైకిళ్లు, ట్రై సైకిళ్లు విత్ బ్యాటరీ, వీల్ చైర్ ఐదు రకాల ఉపకరణాలను ఉచితంగా అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు

2



# మట్టిలో మాణిక్యాలు

(మొదటిపేజీ తరువాయి)

అందించే కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమం, స్త్రీ & శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు ప్రోత్సాహకాలు అందించటం ఇదే తొలిసారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు. పేద విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేశ్‌లు పత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, తదిర మౌలిక ఏర్పాట్లు కొరకు రూ.143 కోట్లు ఖర్చుచేసామన్నారు. నీట్ లో ఉచిత కోచింగ్ సెంటర్లను ఈ ఏడాది నుంచి 10 కి పెంచుతున్నామన్నారు. తద్వారా ఎక్కువ మంది ఐఐటీ, నీట్ తదితర విద్యా సంస్థల్లో ఎక్కువ సీట్లు దక్కే అవకాశం ఉందన్నారు.

గిరిజన సంక్షేమం, మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు వర్ధంతి రోజున గిరిజన విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 315 మంది పదవ తరగతి, ఇంటర్మీడియెట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్స్ అందించటం జరిగిందన్నారు. ఇందులో 34 మంది మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించామన్నారు. ప్రతిభకు పట్టం కట్టే విధంగా మెరిట్ విద్యార్థులకు నగర పురస్కారం అందించడం జరిగిందన్నారు. మొదటి ప్రైజ్ 20,000ల నగదు బహుమతి, రెండో ప్రైజ్ రూ. 15,000 ల నగదు బహుమతి, మూడో ప్రైజ్ రూ. 10,000 ల నగదు బహుమతి అందించడం జరిగిందన్నారు. అదే విధంగా ఉత్తమ సేవలు అందించిన సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు చెందిన 36 మంది ఉద్యోగులు, టీచర్స్ ను మంత్రులు సత్కరించడం జరిగింది. గిరిజన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతిభను చాటుతూ, అత్యుత్తమ ఫలితాలను సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులు, ఆర్థిక సహాయంతో గిరిజన విద్యార్థులు నూతన శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గురుకుల పాఠశాలల స్థాపనకు శ్రీకారం చుట్టారన్నారు. ఆయనే తొలిసారిగా గురుకుల పాఠశాలల అభివృద్ధికి పునాది వేశారన్నారు. సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ ల ముఖ్య కార్యదర్శి



ఎంఎం నాయక్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను సన్మానించటం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ వయస్సులో వచ్చిన అవార్డులు జీవితాంతం గుర్తుంటాయన్నారు. విద్యతో పాటు విద్యార్థులు వినయం, తమ కెరియర్ ను కొనసాగించాలన్నారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి వెళ్లేలా ఈ పురస్కారం అనునిత్యం గుర్తు చేస్తాయన్నారు. గిరిజన సమాజాన్ని వెలుగులోకి తీసుకొచ్చే సాధనం విద్యే అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ, మౌలిక వసతులతో ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించగలడని మేము నమ్ముతున్నామన్నారు. ఈ విజయాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఎంఎం నాయక్ తెలిపారు.

కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి వి. ప్రసన్న వెంకటేష్, సంచాలకులు లావణ్య వేణి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి జి. గౌతమి, సంచాలకులు ఎస్. భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, వార్డెన్లు, తదితరలు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులందరికీ ఉపకరణాలు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరువేల రూపాయల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు పేద వారికి సాయం చేయటంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్నారు. ట్రై సైకిళ్లు, వీల్ చైర్ అందుకున్న లబ్ధిదారులు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు.తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. ఇటువంటి బృహత్కరమైన ఈ కార్యక్రమానికి హాజరవడం విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్నితో కలసి లబ్ధిదారులకు ఉపకరణాలు అందజేయడం సంతోషకరమని గత ప్రభుత్వంలో లబ్ధిదారులు ఉపకరణాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న పార్టీలకు అతీతంగా వేరే ఆలోచన లేకుండా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని అలెంకో (ఆర్టిఫిషల్ లింబ్ కార్పొరేషన్) సంస్థ వారితో చర్చలు జరిపి అతికొద్ది సమయంలోనే లబ్ధిదారుల వినియోగ నిమిత్తం ఉపకరణాలను తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల వలన నందిగామ నియోజకవర్గంలో వరి రబీ పంట బాగా దెబ్బతినడంతో జిల్లా కలెక్టర్ తో ఎంపీ చిన్ని మాట్లాడి రైతుల పక్షాన నిలబడి నియోజకవర్గంలో పది వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేసే విధంగా ఒప్పించడం జరిగినది.ఈ సందర్భంగా నియోజకవర్గ రైతాంగ సోదరుల తరఫున తంగిరాల సౌమ్య చిన్ని కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్, స్పేస్ రంగాల్లో అగ్రగామి రాష్ట్రం



**సీఎంతో డిఫెన్స్, స్పేస్ సలహాదారుల సమావేశం**

**దేశ రక్షణ రంగ అభివృద్ధికి కీలక మలుపు**

**విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** డిఫెన్స్, స్పేస్ రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కీలక సమావేశం జరిగింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో, మాజీ డిఆర్డిఓ చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్ సలహాదారు డా. జి. సతీష్ రెడ్డి ముఖ్యమంత్రిని కలవడం, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా, రాబోయే డిఫెన్స్-ఏరోస్పేస్ పాలసీ రూపకల్పనలో తమ అనుభవాన్ని పంచుతూ, దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించాలని డా. సతీష్ రెడ్డి అనేక విలువైన సూచనలు చేశారు. రాష్ట్రంలోని కీలక ప్రాంతాల్లో డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్‌లు ఏర్పాటయ్యే దిశగా చర్చలు సాగాయి. ప్రజెంటేషన్ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డా. సతీష్ రెడ్డిని శాలువా కప్పి, సత్కరించి, రక్షణ రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు గౌరవం తెలిపారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ మాట్లాడుతూ, "ఇది ఉద్యోగ అవకాశాల కల్పనకు, దేశ రక్షణ రంగ అభివృద్ధికి కీలక మలుపు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో శక్తివంతమైన రక్షణ రంగ పునాదులు వేసుకుంటోంది," అని అన్నారు.

## తీర ప్రాంత గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**కోడూరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా యస్పీ గంగాధరరావు ఆదేశాల ప్రకారం, అవనిగడ్డ డీయస్పీ తాళ్లూరి విద్య శ్రీ పర్యవేక్షణలో, అవనిగడ్డ సీఐ యువ కుమార్ ఆధ్వర్యంలో, కోడూరు ఎస్ఐ కె.చాణక్య, సిబ్బంది, మెరైన్ యస్ఐ పూర్ణ మాధురి వారి సిబ్బందితో కలిసి ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బుధవారం సముద్ర తీర ప్రాంత గ్రామ ప్రజలను అక్రమ చొరబాట్లు గురించి అవగాహన కల్పించి, ఏదైనా సమాచారం ఉన్నట్లయితే వెంటనే తెలుపవలసిందిగా అప్రమత్తం చేయడం జరిగింది.

## నూతన పారిశ్రామిక విప్లవం మొదలైంది

**పామర్రు మే 7 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విప్లవం మొదలైందని రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఉద్యోగం ఇవ్వడం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి రాష్ట్ర యువత ఎదగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వ పాలన సాగుతోందని ఆయన పేర్కొన్నారు. పామర్రు మండలం ఐనంపూడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్ పనులకు బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ఈ పార్కు ఏర్పాటు కోసం స్థానిక శాసనసభ్యుడు కుమార్ రాజా శ్రమించిన తీరు తమకు ఆదర్శనీయమన్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ రాష్ట్రంలో 40 నియోజకవర్గాల్లో తొలి విడతగా ఈ పార్కులను ఏర్పాటు చేస్తుండగా కృష్ణా జిల్లాలో మొట్టమొదటిగా కుమార్ రాజా నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఆయన పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉదయించారని ప్రస్తుతం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా కుటుంబా ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమలకు ప్రాధాన్యం కల్పించారని, గత ఐదు సంవత్సరాల కాలంలో అరాచక పాలన కారణంగా రాష్ట్ర ప్రగతి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. కుట్రపూరితంగా భూములను వెనక్కి లాక్కోవడంతో పరిశ్రమలు తరలి వెళ్ళిపోయాయని పేర్కొన్నారు. భూములు వెనక్కి లాక్కోవడంతో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితి నెలకొని ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే తిరిగి రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకొస్తామని ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చేలా చర్యలు చేపట్టామన్నారు. గతంలో బీహెచ్ఈఎల్ కంపెనీ పామర్రు లో ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు నాయుడు చూపిన చొరవ అభినందనీయమని, గత ఐదేళ్లుగా ఈ పరిశ్రమ ప్రారంభోత్సవానికి కూడా నోచుకోలేదన్నారు. త్వరలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో ఈ పరిశ్రమను ప్రారంభిస్తామన్నారు. అలాగే రాజధాని అమరావతికి దగ్గరలో ఉన్న మచిలీ



పట్నం పోర్టును గేట్ వే ఆఫ్ అమరావతిగా మార్చాలని ఈ జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరూ కలిసి త్వరలో ముఖ్యమంత్రిని కలవబోతున్నట్లు తెలిపారు. పోర్టు ఆధారిత పరిశ్రమలను మచిలీపట్నంలో ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. నీతి, నిజాయితీతో రాష్ట్రం కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం మాత్రమేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసిన విధానాలను ప్రత్యేకంగా పరిశీలించి, గుజరాత్‌లో అమలు చేసినట్లు ప్రధాని మోదీ చెప్పారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉందని, చంద్రబాబు నిర్ణయాలతో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏపీఐఐసీ జనరల్ మేనేజర్ కే బాబ్జి, డిప్యూటీ జనరల్ మేనేజర్ లు సీతామహాలక్ష్మి, జ్యోతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి తాడిశెట్టి నరేష్, మాజీ సర్పంచ్ బొప్పన భరత్ కుమార్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోలవరపు సుబ్బయ్య, జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి మైనేని ఇందిర, పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, స్థానిక తహసిల్దార్ జి.రవికాంత్, ఎండిఓ కె.జ్యోతి లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తుల్జా మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కుమార్ రాజా, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు ఎం ఎస్ ఎం ఈ పార్కు నిర్మాణ పనులకు ఏర్పాటుచేసిన శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

# సూత్రా వేసవి వస్త్రాల ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రారంభం




**విజయవాడ మేజర్ న్యూస్ :** వేసవి సందర్భంగా ప్రత్యేక వస్త్రాల శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చేలా సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్టు సూత్ర రీజనల్ కోఆర్డినేటర్ ఉమేష్ మాంద్య తెలిపారు. విజయవాడ నగరంలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక లో బుధవారం సూత్రా ఎగ్జిబిషన్ ను అతిథులుగా హాజరైన వి.ఎన్. మోదడుగు విజయలక్ష్మి, ఏఎన్ కూన జ్యోతి, బి. అనిత, పి. రూప లాబణ్య, వాణి ఉషశ్రీ, వి. మాలతి తో కలిసి ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాషన్ దుస్తులతో పాటు హాయినిచ్చే వేసవి దుస్తుల ప్రదర్శనను ఏర్పాటు చేసామన్నారు. ఈ ప్రదర్శన అమ్మకాలు మే 7, 8 తేదీలలో రెండు రోజులు మాత్రమే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు. ఇది ఒక అద్భుతమైన ఫ్యాషన్ ప్రపంచం అన్ని రకాల సాంప్రదాయ, ఆధునిక వస్త్రాలు ప్రతి వేడుకకు అవసరమైనవి ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు. రాజ్ రూపికాస్, వారసత్వ ఉత్తమ ఫ్యాషన్స్ నిలయం ఖ్వాహిష్, ఆధునిక ఫ్యాషన్స్ కు అద్దం పట్టే శైరీ ఫ్యాషన్ కోర్ట్, సమకాలీన వస్త్ర నందనం సదా ముంబాయి, వేసవిని మైమరపించు ఎత్నిక్ వేర్ – టెక్నో డార్జి, మహాలక్ష్మి జ్యుయలర్స్, హెర్సాఖీ జ్యుయల్స్, ఎస్ జె ఎస్ జ్యుయలర్స్ వంటి సంస్థలు తమ ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో మీకు అందుబాటులో ఉంచాయని చెప్పారు. ఈ సూత్రా ప్రదర్శన వేసవిలో సౌకర్యంగా ఉండే స్టయిల్ మిళితమైన వస్త్రాలతో ఉంటుందన్నారు. విభిన్న తరహా రకాల ఇక్కడ కూడా అలాగే ఉంది ఎన్నో దుస్తులు ఈ ప్రదర్శనలో నిర్వాహకులు అందుబాటులో ఉంచామన్నారు. డిజైనర్స్ పని నైపుణ్యత నిండిన వస్త్రాలు, సూర్యకాంతిని మించిన ఆభరణాల ధగ ధగలు, వేసవిని ఉపశమించు ఉపకరణాలు విస్తృతంగా ఈ ప్రదర్శనలో ఉంచామని చెప్పారు. అన్ని రకాల డిజైనర్ విశిష్ట వస్త్ర సంపద ఒకే చోట సూత్రా ఏర్పాటు చేసిందన్నారు. పండుగలు, వివాహాల వంటి అన్ని వేడుకలకు అవసరమైన అన్ని సంప్రదాయ వస్త్రాలు, ఫ్యాషన్ దుస్తులు ఈ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. సూత్రా వస్త్రాలు వేడుకలను మరింత వైభవంగా రూపొందిస్తాయని, దేశంలోని పేరొందిన ఎందరో డిజైనర్స్, వస్తువుల తయారీదారులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారన్నారు.






## నియాన్ మహీంద్ర నూతన షోరూమ్ ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** మహీంద్ర డీలర్ నియాన్ ఆటో నూతన షోరూమ్‌ను కానూరులో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభు కిషోర్ మాట్లాడుతూ, నియాన్ ఆటో అతి తక్కువ కాలంలో సాధించిన వేగవంతమైన అభివృద్ధిని ప్రశంసించారు. వినియోగదారుల అనుభవాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటూ నూతన ప్రమాణాలను నెలకొల్పే దిశగా సంస్థ దృష్టి సారిస్తుందన్నారు. మహీంద్ర అండ్ మహీంద్ర సేల్స్ హెడ్ పవన్ కుమార్ మాట్లాడుతూ, అత్యాధునిక సదుపాయాలతో విస్తృత స్థలం, డిజిటల్ ఫస్ట్‌గా షోరూమ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఎస్.యూ.వి, ఎలెక్ట్రిక్ వాహనాలు ప్రత్యేక విభాగాలు ఉన్నాయని తెలిపారు. నియాన్ గ్రూప్ గత 12 ఏళ్లుగా మహీంద్ర బ్రాండ్‌కు నమ్మకమైన భాగస్వామిగా ఉందని పేర్కొన్నారు. అలాగే నూతన వర్క్‌షాప్‌ను కూడా ప్రారంభించినట్లు తెలిపారు. మహీంద్ర అన్ని వాహనాలకు సర్వీస్ అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్, జాయింట్ డైరెక్టర్ హర్ష, సచిన్ గుప్తా, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.




## లెజెండరీ అవార్డు అందుకున్న నల్లూరి వెంకట జగదీష్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఓటిఎస్ అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నల్లూరి వెంకట జగదీష్ కి, హైబిజ్ టీవీ మీడియాఅవార్డ్స్ 2025లో లెజెండరీ అవార్డు ప్రదానం చేసారు. ఈ పురస్కారం ఆయన మీడియా,ప్రకటన రంగానికి చేసిన అసాధారణ సేవలను గుర్తించి ప్రదానం చేయబడింది. ఈ అవార్డును తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు.నలభై సంవత్సరాలకు పైగా అనుభవంతో వెంకట జగదీష్ ప్రాంతీయ ప్రకటన రంగంలో కీలక పాత్రపోషించారు. ఆయన నాయకత్వంలో ఓటిఎస్ అడ్వర్టైజింగ్ ప్రముఖ సంస్థగా ఎదిగి, మౌలికసదుపాయాలు, పరిపాలన, విద్య, ఆరోగ్య రంగాలలో సమగ్ర ప్రచారాలను విజయవంతంగానిర్వహించింది.జాతీయ, ప్రాంతీయ ప్రాధాన్యత కలిగిన అనేక ప్రభావవంతమైన ప్రచారాలను ఆయన నడిపారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడంలో, ప్రభుత్వ సమాచారాన్ని సమర్ధవంతంగా చేర్చడంలో ఆయనకథన శైలి, బ్రాండ్ నాయకత్వం కీలకంగా ఉండేది. ఈ సందర్భంగా వెంకట జగదీష్ మాట్లాడుతూ హైబిజ్ టీవీ నుండి ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని ఈ గుర్తింపు నా టీమ్కు కూడా చెందుతుందనీ తెలిపారు.

# NANDIGAMA MUNICIPALITY

## 'e' Procurement Tender Notice Roc No: 798/2024/E1.Dt: 07.05.2025

| Sl.No | Name of the Work | Grant | Estimate Amount |
|---|---|---|---|
| 1 | Desiltation of major and minor drains at various places in 1st, 2nd, 7th, 8th, 17th, 18th, 19th and 20th wards in Nandigama Municipality | BPS 2019 & LRS 2020 | Rs. 15,00,000/- |

**Note:**

All rights are reserved to the Commissioner to cancel or Reject the tenders without any reasons (As per G.O.Ms No.94, Dt.01.07.2003 I & CAD) Further details can be seen @ 'e' procurement market place

@www.tender.apeprocurement.gov.in

Download of bid documents starts from: 08.05.2025@11.00 A.M

Last Date/time for receipt of tenders on 12.05.2025 @11.00 A.M

Bid Closing on 12.05.2025 @ 5.00P.M

**Contact No: 9490781856, 8341509213**

Commissioner
Nandigama Municipality

# విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ ఎంపికకు కమిటీ నియామకం

**ఔత్సాహికులు ఈ నెల 10వ తేదీలోగా ఎంట్రీలు పంపండి**

**విజేతకు ఆకర్షణీయ నగదు బహుమతితో పాటు సముచిత గౌరవం**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 7, మేజర్ న్యూస్ :** అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభమైన శుభతరుణంలో, రాజధానికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహిస్తున్న బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంపికకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చివరి అవకాశంగా ఔత్సాహికులు మే 10 వరకు తమ బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంట్రీలను Brandvjacomp.collectorntrdist@gmail.com మెయిల్ ఐడీకి పంపాలని కలెక్టర్ కోరారు. ఔత్సాహికులు వారి పేరు, చిరునామా, మొబైల్ నంబరును కూడా తెలియజేయాలన్నారు. విజయవాడ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా సరైన బ్రాండ్ నేమ్, ట్యాగ్ లైన్‌ను సూచించి, ఎంపికైన వారికి నగరంలో సముచిత గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి గౌరవాన్ని సొంతం చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఔత్సాహికులు ఎంట్రీలు పంపాలని కోరారు. విజయవాడ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా, నగరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే ఉద్దేశంతో బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరగా ఇప్పటివరకు 250కు పైగా ఎంట్రీల ద్వారా అద్భుతమైన టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. మే 10 వరకు వచ్చిన ఎంట్రీలను క్షుణ్నంగా పరిశీలించి, బ్రాండ్ ఇమేజ్ టైటిల్‌ను ఎంపిక చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించామన్నారు. కమిటీలో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఛైర్మన్‌గా, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్య కన్వీనర్‌గా ఆంధ్రప్రదేశ్ హోటళ్ల అసోసియేషన్, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా టూరిజం అధికారి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్‌లను సభ్యులుగా నియమించినట్లు వివరించారు. పోటీలో విజేతకు ఆకర్షణీయ నగదు బహుమతులను అందించి, సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## కాలిఫోర్నియా బాదం పోషకాల చక్కదనంతో అమ్మ ఆరోగ్యాన్ని వేడుక జరుపుకోండి




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ మాతృ దినోత్సవ వేళ, అమ్మను జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా వేడుక జరుపుకుందాం. ఇందుకు ఒక ఆలోచనాత్మక మార్గం కాలిఫోర్నియా బాదంను ఆమె దినచర్యలో భాగం చేయడం. గింజల రాజుగా పిలువబడే కాలిఫోర్నియా బాదం, ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి 15 ముఖ్యమైన పోషకాలకు సహజ వనరు. ఆమె దినచర్యలో కొన్ని బాదం పప్పులను జోడించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటుగా, గుండె ఆరోగ్యానికి మద్దతు అందిస్తుంది. మెరిసే చర్మానికి, బరువు నిర్వహణకు, శక్తిని అందించడంలో సహాయపడుతుంది.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన వీఎంసీ ఫైర్ ఆఫీసర్స్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి బుధవారం ఉదయం గాయత్రి నగర్ లో ఉన్న వీయస్ యన్ షాపింగ్ మాల్, వాల్ట్ బ్రేవరీ (పబ్), మార్క్స్ షో రూమ్, కోర షోరూమ్, పీటర్ ఇంగ్లాండ్ షోరూమ్ ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు సమ్మర్ క్యాంప్



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలోని జిల్లా గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో పిల్లలకు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, మానవతా స్వచ్ఛంద సమస్తా జనరల్ సెక్రటరీ డాక్టర్ హసీమ్ బేగ్, మానవతా స్వచ్ఛంద సమస్తా అధ్యక్షుడు కిషోర్, పెద్దలు ముదిగొండ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతి వేడుకలు



**మొవ్వ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర స్వామి వారికి సుప్రభాత గణపతి పూజ, అష్టోత్తర కలశ స్థాపన, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి పువ్వాడ సురేష్, నందిపాటి వెంకట రమేష్, గ్రామ వాసవి క్లబ్ అధ్యక్షులు నంబూరి జగదీష్ కృష్ణ,మాటూరి వెంకటేశ్వరరావు, నందిపాటి వసంత కుమార్, మాటూరి బ్రహ్మయ్య, బెజవాడ సాంబశివరావు, పువ్వాడ శ్రీనివాసరావు, పల్లంపాటి వెంకట సత్యనారాయణ, పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నాం



**నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్**

**వి.కొత్తపాలెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**కోడూరు మేజర్ న్యూస్ :** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నట్లు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం కోడూరు మండలం వి.కొత్తపాలెంలో గ్రామ పంచాయతీ సహకారంతో నాంది కమ్యూనిటీ ఐ ప్యూర్ సంస్థ వారు నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం తరహా వాటర్ ప్లాంటును వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ పూర్తి స్థాయిలో శుద్ధి చేసిన నీటి వినియోగం ద్వారా నీటి సంబంధిత వ్యాధులు సంక్రమణ నిరోధించవచ్చు అన్నారు. నాంది కమ్యూనిటీ సంస్థ దేశంలోని ఏడు రాష్ట్రాల్లో 650కి పైగా వాటర్ ప్లాంట్లు, ఏపీ, తెలంగాణల్లో వందకు పైగా వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు





**కంచికచర్ల మే 7 మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా స్థానిక మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి యువసేన ఆధ్వర్యంలో అమ్మవారి జన్మ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. 108 కలిశాలతో అమ్మవారి ఊరేగింపు జరిగింది. తెల్లవారు జామున మహిళలందరూ దేవాలయానికి చేరుకొని 108 కలశాల లో పంచామృతాలతో అమ్మవారికి అభిషేకాలు జరిగాయి. మహిళలందరూ దేవాలయంలో లలితా సహస్రనామం, విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. జై వాసవి జై జై వాసవి అనే నినాదంతో దేవాలయం మారు మ్రోగింది. అమ్మవారి జన్మ దినోత్సవ సందర్భంగా కుంకుమ పూజలు శ్రీ వాసవి అమ్మవారికి మల్లెపూలతో అలంకరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళ భక్తులు పాల్గొన్నారు

## కోసూరులో అల్లూరి 101 వర్ధంతి వేడుకలు




**మొవ్వ (మే 7) మేజర్ న్యూస్ :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ కోసూరు గ్రామ క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందా వీర వెంకట నాగేశ్వరరాజు ( బుజ్జి) సిపిఐ పార్టీ పామర్రు నియోజకవర్గ కె.వి అప్పారావు మహలి నాగరాజు బి శ్రీనివాసరాజు పలువురు క్షత్రియ యువకులు పాల్గొన్నారు.

## రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చినగొన్నూరు గ్రామస్తులు కోటప్రోలు రామాంజనేయులు, సీతామహాలక్ష్మిల కుటుంబ సభ్యులను కైకలూరు నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. బుధవారం జిల్లా వైఎస్సార్సీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగుతో కలిసి చిన్నగొన్నూరులోని గృహంలో రామాంజనేయులు, సీతామహాలక్ష్మిల చిత్రపటంవద్ద నివాళులర్పించిన వైఎస్సార్సీపీ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ఒకే కుటుంబంలో ఇద్దరు మరణించడం చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. ఇటీవల నందివాడవద్ద బైక్ వెళ్తూ రోడ్డు ప్రమాదంకు గురై మరణించిన విషయం విదితమే. ఈ కార్యక్రమం లో ముదినేపల్లి మండల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సాక్షి సాయిబాబు, రంగశెట్టి కొండా, దివి సతీష్, వెంకటేశ్వరరావు, సుబ్బయ్య, ఆంజనేయులు, రామ్మోహన్,, చిన్న గొన్నూరు గ్రామానికి చెందిన బాబురావు, అర్జునరావు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామికి విశేష పూజలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కాలజ్ఞాన తత్వవేత్త శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం విశేష పూజలు చేశారు. ఉదయాన్నే స్వామివారికి ఆవుపాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.

# స్వతంత్ర దేవ్ సింగ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన పారిశ్రామికవేత్త విక్కుర్తి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్ నీటి పారుదల శాఖా మంత్రి, బిజెపి సీనియర్ నాయకులు స్వతంత్ర దేవ్ సింగ్ ని అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. న్యూఢిల్లీలో విక్కుర్తి బుధవారం బిజెపిలో కీలక పాత్ర పోషిస్తున్న స్వతంత్ర దేవ్ సింగ్ ని కలిసి, కొద్దిసేపు చర్చించుకున్నారు. గత 10 సంవత్సరాల నుంచి తమ మధ్య గల అనుబంధ స్మృతులను నెమర వేసుకుంటూ, కొద్దిసేపు మాట్లాడుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని నాగాయలంక మండలంలో గల గుల్లలమోద గ్రామంలో క్షిపణి అణు పరిశోధనా కేంద్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసిన సందర్భంగా, ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

దక్షిణ భారతదేశ డిఆర్డిఓ ఇంజనీరింగ్ విభాగం అధిపతి యాగయ్యను కలిసిన విక్కుర్తి, గుల్లలమోద ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా నిధులు మంజూరు చేసి, అభివృద్ధికి సహకరించవల సినదిగా భారతీయ జనతా పార్టీలో అత్యంత కీలక వ్యక్తిగా చురుకైన పాత్ర పోషిస్తున్న స్వతంత్ర దేవ్ సింగ్ ని విక్కుర్తి శ్రీనివాస్ కోరినట్లు చెప్పారు.

## బంగారు పతకాలు సాధించిన మహాలక్ష్మి,ఉమాదేవిలకు ఘన సన్మానం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం మైసూర్ లోని అవధూత దత్త పీఠం వారు ఇటీవల నిర్వహించిన భగవద్గీత పోటీ పరీక్షలలో బందరువాసులు ఘంటసాల మహాలక్ష్మి,ఘంటసాల ఉమాదేవి పాల్గొని అఖండ విజయం సాధించి,చెరొక బంగారు పతకాన్ని పొందారు. గత రెండు సంవత్సరాలుగా వారు కఠోర దీక్షతో నిత్య సాధన చేసి భగవద్గీత లోని 18 అధ్యాయాలు, సమస్త శ్లోకాలు కంఠస్థం చేసారు. పరీక్ష సమయంలో నిర్వాహకులు అడిగిన అన్ని శ్లోకాలను వారు గడగడా చెప్పి బంగారు పతకాలను సాధించారు.ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నగరంలోని ఉదయపు నడక మిత్రమండలి భవనంలో జరిగిన యోగా శిక్షణ తరగతుల్లో యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు, మద్దాల చింతయ్య, శీలం రమేష్ పలువురు యోగ సభ్యులు అందరూ కలిసి విజేతలను పుష్పగుచ్చాలు, కాశ్మీరీ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

విజేతలైన మహాలక్ష్మి, యోగ గురువులు గురునాథ్ బాబు సతీమణి కావడం చెప్పుకోదగ్గ విశేషం.ఆ బంగారు పతకాలను వచ్చే నెలలో పూజ్యులు గణపతి సచ్చిదానంద స్వామీజీ సువర్ణ హస్తాలతో విజేతలైన మహాలక్ష్మి, ఉమాదేవి అందుకోనున్నారు.

# మచిలీపట్నం నుండి తరలిపోతున్న వయోవృద్ధుల జిల్లా కోర్టు







### జిల్లా ముఖ్య కేంద్రంలో ప్రాముఖ్యత తగ్గిపోతున్న న్యాయస్థానాలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా స్థాయిలో వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కృష్ణాజిల్లా ఆరవ అదనపు జిల్లా కోర్టును మచిలీపట్నం నుండి అవనిగడ్డకు తరలిస్తూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో న్యాయస్థానాల ప్రాముఖ్యత రోజురోజుకు తగ్గి పోవడం ఆందోళన కరమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు.బుధవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో కక్షిదారుల ముంగిట న్యాయం పేరుతో మచిలీపట్నంలో ఉన్న కోర్టులు కేసుల పరిధిని తగ్గించి గతంలో గుడివాడ, నూజివీడు, నందిగామలో అదనపు జిల్లా కోర్టులు ఏర్పాటు చేయడంతో మచిలీపట్నంలో కేసుల విచారణ గణనీయంగా తగ్గిపోయింది. ఇప్పుడు 6వ అదనపు జిల్లా కోర్టును కూడా అవనిగడ్డ కి తరలింపు ఏర్పాటు చేయడంతో మచిలీపట్నం ప్రాముఖ్యత మరింత తగ్గిపోయింది. వయోవృద్ధుల కోసం ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి కోర్టును అవనిగడ్డకు బదిలీ చేయటం ఎంతవరకు సమంజసం అని పలువురు సీనియర్ సిటిజన్స్ ప్రశ్నిస్తున్నారని బాలాజీ తెలియజేశారు. మచిలీపట్నంలో 13 న్యాయస్థానాలు ఉన్న కేసులు పరిధి మాత్రం కొన్ని మండలాలకు పరిమితం అయిపో యింది. 125 సం.ల చరిత్ర కలిగిన మచిలీపట్నం లో గతంలో సదర్ అదాలత్ పేరుతో గుంటూరు జిల్లా నుండి విశాఖపట్నం వరకు కేసులు విచారణ మచిలీపట్నంలో జరిగేవి. అంచెలంచెలుగా కోర్టులు తరలిపోవడంతో మచిలీపట్నంలో న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా క్రిమినల్ కేసుల్లో 41 ఏ ప్రకారం పోలీస్ స్టేషన్‌లోనే బెయిల్ మంజూరు చేయడంతో జూనియర్ న్యాయవాదులకు వృత్తి పరంగా గణనీయంగా నష్టం జరుగుతుంది. ఎన్ని కొత్త కోర్టులు వచ్చినా జిల్లా ముఖ్య కేంద్రాం మచిలీపట్నం విడిచిపెట్టి విజయవాడలోనే ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఏసీబీ కోర్టు, కమర్షియల్ కోర్టు, కోపరేటివ్ ట్రిబ్యునల్, మహిళా కోర్టులు విజయవాడకి పరిమితమై మచిలీపట్నంనీ పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కేవలం జిల్లా స్థాయిలో పొక్సు కోర్టు, ఎస్సీ ఎస్టీ నేరం నియంత్రణ కోర్టు మాత్రమే మచిలీపట్నంలో పనిచేస్తుంది. ఇటీవల జిల్లా వినియోగా దారుల కమిషన్ చైర్మన్ కూడా మచిలీపట్నంలో ఒకరోజు విజయవాడలో నాలుగు రోజులు ఉండే విధంగా ఏర్పాటు చేయడం కూడా వినియోగదారులకు ఇబ్బందులు కలిగిస్తుంది.. జిల్లా ముఖ్య కేంద్రం ప్రాధాన్యత కోల్పోతుంది. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మంగళవారం అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి ఆరోవ అదనపు జిల్లా కోర్టు మచిలీపట్నం నుండి తరలించకూడదని నూతన కోర్టులను మచిలీపట్నంలో ఏర్పాటు చేయాలని కొన్ని కోర్టులు క్యాంపుకోర్టులుగా నిర్వహణ చేయాలని న్యాయవాదులు ఏకగ్రీవం గా కోరారు. కోర్టులు తరలిపోవడంతో మచిలీపట్నంలో ఉన్న 700 మంది న్యాయవాదులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బాలాజీ అన్నారు. రాబోయే రోజుల్లో జూనియర్ న్యాయవాదులకు మరింత గడ్డు పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. విశాలమైన న్యాయస్థానాలు న్యాయమూర్తుల క్వార్టర్స్ ఉన్న మచిలీపట్నంలో న్యాయస్థానాల అవసరం ఎంతైనా ఉందని బాలాజీ అన్నారు.మచిలీపట్నం నుండి కోర్టులు తరలిపోకుండా, నూతనంగా ఏర్పాటు చేసే కోర్టులు జిల్లా ముఖ్య కేంద్రంలో ఉండే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు.



## విద్యార్థి దశనుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలి

### జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులకు జిల్లా గ్రంథాలయంలో పఠన శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. విద్యార్థుల పఠన శిక్షణ తరగతులను మంగళవారం కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పర్యవేక్షించారు.విద్యార్థి దశ నుండే విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో పుస్తక పఠనం ఉన్నత ఉద్యోగాలలో స్థిర పడటానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు తెలుగు భాషలో అచ్చువేసిన పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహిత్య సభ్యులు రాజేంద్రప్రసాద్, గ్రంథాలయ ఉద్యోగులు, నగరంలోని ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## "మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్" పౌర సేవలు సద్వినియోగం చేసుకోండి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మన మిత్ర వాట్స్ యాప్ గవర్నెన్స్ స్టాండ్ లను అన్ని సచివాలయాల ఎదుట ఏర్పాటు చేయించడం జరిగిందని గుడ్లవల్లేరు ఎంపీడీఓ టి.విజయసారధి తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మన మిత్ర వాట్స్ యాప్ గవర్నెన్స్ మొబైల్ నెంబరు 95523 00009 ద్వారా మొదటి దశలో రాష్ట్ర ప్రభుత్వం 161 ప్రజా సేవలను ప్రవేశపెట్టిందని, రెండవ దశలో మరో 360 సేవలను ప్రారంభించనున్నట్లు, పోస్టర్స్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలని, కుల, ఆదాయ తదితర ధృవపత్రాల కొరకు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటివద్దే పొందుకోవచ్చని, మన మిత్ర వాట్స్ యాప్ గవర్నెన్స్ కరపత్రాలను సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేసి తెలియచేయటం జరిగినదని ఎంపీడీఓ సారధి తెలిపారు.

## శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీఎంహెచ్వో శర్మిస్తా



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ శర్మిస్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆమె మాట్లాడుతూ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని ఆ విధంగా గర్భిణీలను ప్రోత్సహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. అనితకు బుధవారం సూచించారు. ఓపి డయేరియా కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు బెడ్లను, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలపై పరిశీలన చేసి, రికార్డులు పరిశీలించి సంతృప్తి చెందారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి

### అమ్మవారికి లక్ష మల్లెల పూజ



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్యుల ఇలవేలుపు శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం చల్లపల్లిలో అత్యంత వైభవోపేతంగా జరిగాయి. స్థానిక పొట్టిశ్రీరాములు వీధిలోని శ్రీఆర్యవైశ్య సంఘ భవనం నుంచీ ఆర్యవైశ్య యువజన సంఘం వారిచే పల్లకీసేవ, శ్రీవాసవీ మహిళా మండలి వారిచే 58 రకాల పూలు, పండ్లను ఊరేగింపుగా పెదకళ్లేపల్లి రోడ్డులోని శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయానికి తీసుకువెళ్లారు. ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, లక్షల మల్లెల పూజలను ఆలయ అర్చకులు మామిళ్లపల్లి శివరామకృష్ణ, లంక చక్రపాణిలు నిర్వహించారు. వాసవీ మహిళా మండలి ప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. కళ్యాణమండపం అధ్యక్ష, కార్యదర్శులు కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగారావు, జూపూడి సాయి, వరదా హరిగోపాల్, వరదా రాజశేఖర్, రాంప్రసాద్, తమ్మన సతీష్, గోళ్ల ద్రోణ, కొల్లిపర నళిని, తమ్మన సాంబశివరావు, మణికంఠ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**వత్సవాయి, మే 7, మేజర్ న్యూస్ :** వత్సవాయి మండలం, భీమవరం గ్రామంలో భార్యాభర్తల మధ్య జరిగిన వివాదంలో,పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. చంద్రర్లపాడు మండలం వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన మార్కపూడి సురేష్‌కు వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన కళ్యాణికి వివాహం జరిగింది.వీరిద్దరి మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో కళ్యాణి భీమవరం గ్రామంలో తన తల్లి ఇంటి వద్ద గత నెల రోజులుగా ఉంటున్న భార్యను,తీసుకువెళ్లడానికి నిన్న సాయంత్రం భీమవరం గ్రామానికి చేరుకున్న సురేష్ భార్యా,భర్తల ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంతో వెంటనే పురుగు ముందు త్రాగగా, స్థానికులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగాఅప్పటికే చనిపోయినట్లు నిర్ధారించిన డాక్టర్లు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వత్సవాయి పోలీసులు.

## కోటిరెడ్డికి నివాళులర్పించిన వైవి సుబ్బారెడ్డి, కైలే



**పామర్రు మే 7 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ లో ఇటీవల మరణించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏరువ కోటిరెడ్డి చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు, కృష్ణాజిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీకి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయ భూములకు టెండర్ కం వేలంపాట

**నందిగామ, మే 7, మేజర్ న్యూస్:** మండలం దాములూరు కూడలి చెన్న కేశవ స్వామి, వీరులపాడు మండలం జయంతి రామలింగేశ్వర స్వామి ఆలయాలకు చెందిన భూములకు ఈనెల తొమ్మిదో తేదీ శుక్రవారం టెండర్ కం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయాల ఈఓ నారాయణ నరసింహామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయా ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకుయ7.26 సెంట్లు భూమికి వీరులపాడు మండలం జయంతి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గం.కు య15.26 సెంట్ల భూమికి టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు నారాయణ నరసింహామూర్తి తెలిపారు. ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో జరిగే స్వామి వారి భూముల కౌలు భూముల బహిరంగ వేలం పాటలో ఆసక్తిగల రైతులు పాల్గొనాలని కోరారు.

## సచివాలయాల్లో కొత్త రైస్ కార్డు సేవలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మే 7 నుండి గ్రామ సచివాలయాలలో ఏడు (7) రైస్ కార్డ్ – సంబంధిత సేవలు ప్రారంభించబడుతున్నాయని ప్రభుత్వం అధికారికంగా సర్క్యులర్ విడుదల చేసింది. ఈ 7 సర్వీసులు ఏమనగా 1. కొత్త బియ్యం కార్డు దరఖాస్తు, 2. బియ్యం కార్డులో సభ్యుని చేరిక 3. బియ్యం కార్డు విభజన 4. బియ్యం కార్డు సభ్యుల తొలగింపు 5. బియ్యం కార్డు సరెండర్ 6. బియ్యం కార్డులో చిరునామా మార్పు 7. రైస్ కార్డ్‌లో ఆధార్ సీడింగ్ తప్పుగా ఉంటే సరిచేయటం జరుగుతుంది. మరింత సమాచారం కోసం మీ గ్రామ సచివాలయాన్ని సందర్శించి సేవలను పొందవచ్చు.

## రూటు మారిన నాగాయలంక- నరసాపురం సర్వీస్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి నాగాయలంక నుండి నరసాపురం ప్రస్తుతం నడపబడుతున్న సర్వీసును అమలాపురం వరకు పొడిగిస్తూ మార్పు చేయబడినట్లు ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిఎం కే హనుమంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో నాగాయలంక నుండి మచిలీపట్నం ముదినేపల్లి కైకలూరు ఆకివీడు మీదుగా వెళ్లే ఈ సర్వీస్ రూటు మార్చి నాగాయలంక నుండి ఉ.6.20 గంటలకు, 06.50 గంటలకు అవనిగడ్డ నుండి బయలుదేరి మచిలీపట్నం, బంటుమిల్లి, కృత్తివెన్ను, భీమవరం పాలకొల్లు, రాజోలు, అమలాపురం వెళ్లి మరల అదే మార్గంలో అమలాపురంలో మ.గం.1.40 ల కు బయలుదేరి నాగాయలంక, అవనిగడ్డ చేరుతుందన్నారు. ఈ మార్పు ఈనెల 9 శుక్రవారం నుండి అమల్లో ఉంటుందని తెలిపారు.కాగా ఇప్పటివరకు ఈ సర్వీస్ ద్వారా ఉదయం పూట పెడన, ముదినేపల్లి, కైకలూరు, ఆకివీడు వెళ్లే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు.

## నేడు టీడీపీ మండల పార్టీ సమావేశం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ సమావేశం గురువారంసాయంత్రం ఐదు గంటలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్లనారాయణరావు నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు బొబ్బ గోవర్ధన్ విచ్చేయుచున్నారు అన్నారు. కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

# అనుకోని పరిస్థితులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### మనోధైర్యంతో జాగ్రత్తలు పాటించాలి : ఆర్డీఓ కే స్వాతి





మచిలీపట్నం మేజర్ న్యూస్ : అనుకోని పరిస్థితులు సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి భయాందోళనకు గురికాకుండా మనోధైర్యంతో జాగ్రత్తలు పాటించాలని మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బందికి సూచించారు.బుధవారం సాయంత్రం మచిలీపట్నం ఆర్ డి ఓ కే స్వాతి ఆధ్వర్యంలో మచిలీపట్నం మండలం తాళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సివిల్ డిఫెన్స్ (పౌరుల రక్షణ) మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. అపాయాలు సంభవించినప్పుడు పౌరులు ఏ విధంగా ప్రవర్తించాలి, ఏమేమి జాగ్రత్తలు పాటించాలి అనే విషయం పైన ఎన్ డి ఆర్ ఎఫ్, బెల్, ఎన్సిసి సిబ్బంది చాలా చక్కగా వివరించారు. ముఖ్యంగా భవనాలు కూలినప్పుడు గాయపడిన బాధితులను నలుగురు లేదా ఇద్దరు ఎలా మోసుకెళ్లాలి నేరుగా చేసి చూపించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 244 జిల్లాలలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనల మేరకు తాళ్లపాలెంలో మాక్ డ్రిల్ నిర్వహించామన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం దుర్ఘటన నేపథ్యంలో అనుకోని పరిస్థితులలో గాల్లో నుండి దాడులు సంభవిస్తే ప్రజల ప్రాణాలను రక్షించుటకు, ఎటువంటి నష్టము లేకుండా భయాందోళనకు లోను కాకుండా ముందస్తుగా ఏమి చేయాలి అనే విషయం పైన మాక్ డ్రిల్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా జాగ్రత్తలు తెలుసుకొని మరో పదిమందికి సురక్షితంగా ఏ విధంగా ఉండాలో తెలియజేయాలన్నారు. సైరన్ మోత విన్న వెంటనే అప్రమత్తం కావాలని అది ప్రమాద సూచనగా భావించి ఇంట్లో ఉన్నవారు ఇంట్లోనే ఉండి, బయట ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. పిల్లలు పెద్దలు మహిళలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కిటికీలు, తలుపులు, మూసివేసి వాటి దగ్గర ఉండరాదన్నారు. ఇంట్లో దీపాలు, సెల్ ఫోన్లు, బ్యాటరీలు, టీవీలు అన్ని ఆఫ్ చేసి ఉంచాలని లేకుంటే శత్రుదేశం డ్రోన్లు పసిగడతాయన్నారు. అనుకోని పరిస్థితులలో బయట ఉన్నప్పుడు విమానాలు వస్తే వెంటనే నేలపై పడుకుని దొగాడుతూ పక్కనున్న భవనాలు లేదా ఏదేని సురక్షిత ప్రాంతంలోకి చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణ అవతార్, జిల్లా విపత్తులు అగ్నిమాపక అధికారి ఏసురత్నం, సీఐ పరమేశ్వర్, ఎన్సిసి అధికారులు రహమతుల్లా, యాదవ్. పలువురు తహసీల్దారులు, రెవెన్యూ,వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీసు శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక డ్వాక్రా మహిళలు, తదితర క్షేత్రస్థాయి సిబ్బంది దాదాపు 500 మంది దాకా పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




**గన్నవరం, మే 7, మేజర్ న్యూస్ :** దేశంలో యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీని నిలబెట్టుకోవాలని గన్నవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పెద్ద వాసుదేవరావు అన్నారు. బుధవారం గన్నవరం సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి పాలనలో దేశాన్ని వెట్టి చాకిరి వ్యవస్థ వైపుకు తీసుకు వెళుతుందని విమర్శించారు. దేశంలో యువతకు చాలీచాలని జీతం తో జీవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి నిరుద్యోగం నిర్మూలనదించాలని సంకల్పన లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే రంగంలో 15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలి, రైతులు గిట్టుబాటు ధర లేక తమ పిల్లలను వ్యవసాయం వైపు చూడకుండా అప్పులు చేసి ఉన్నత చదువులు చదివించినప్పటికీ అందుకు తగ్గ ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని అన్నారు. కేంద్రంలో బిజెపి ఎన్డీఏ సర్కార్ అండ దండలతో ఆర్ఎస్ఎస్ సంఘం పరివార్ సంస్థలు, దేశంలో మతకల్లో కుమ్మలాటలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల నుంచి పక్కదోవ పట్టించడానికి హిందూ ముస్లిం విభజన విద్వేషాలు రగిలించి మరణ హోమం సృష్టిస్తుందని అన్నారు. జాతుల మధ్య సమస్య సృష్టించి హింసాకాండతో మణిపూర్ ఇప్పుడు కూడా అగ్నిగుండంగా మారిందని, ఈ మణిపూర్ లో ఇరు వర్గాలకు చెందిన వందలాది మంది మరణించారని అన్నారు. ప్రధాని మోదీ ఒక్కసారి కూడా మణిపూర్ లో పర్యటించిన పాపాన పోలేదని విమర్శించారు. ఈ నెల 15 నుండి 18 వరకు తిరుపతిలో జరిగే ఏఐ వైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కట్టవరపు విజయరావు, నూతక్కి మోహన్ రావు, ధీరజ్ లోకేష్, చరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ పై పరిశీలన చేసిన ప్రత్యేక అధికారి



**పమిడిముక్కల మే 7 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని మర్రివాడ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి ఎం.ఎన్. రాణి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురి ఇళ్లకు వెళ్లి చెత్త సేకరిస్తున్న విధానంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ సిబ్బంది ప్రతిరోజూ చెత్త సేకరిస్తున్నారా లేదా అనే విషయాలను ఆమె పరిశీలించారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడంపై ఆయా గృహిణులకు ఆమె ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి రాణి తో పాటు ఎండిఓ వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్మైలీ తదితరులు పాల్గొన్నారు.




## సూర్య ఘర్ పై అవగాహన కల్పించండి : ఎం.ఎన్ రాణి

**పమిడిముక్కల మే 7 మేజర్ న్యూస్ :** సోలార్ విద్యుత్తు వినియోగంపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ కార్యదర్శులకు అధికారులు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్, మండల ప్రత్యేక అధికారిణి అయిన ఎం.ఎన్.రాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూర్య ఘర్ పేరుతో ఏర్పాటు చేసిన పథకంపై ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిపైన నా సోలార్ ఫలకాలను ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు అవసరమైన విద్యుత్తును వినియోగించుకోవడంతోపాటు మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి అందించి ఆదాయం కూడా సమకూర్చుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి అందరూ ఈ పథకాన్ని వినియోగించుకునేలా చూడాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ట్రాన్స్ కో ఎఇ శ్రీనివాసరావు, వెలుగు ఏపిఎం వెంకటేశ్వర్లు, ఎండిఓ వెంకటేశ్వరరావు లతోపాటు మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

### దేశంలో అలజడులు సృష్టించేలా..

## మెసేజ్ ఫార్వర్డ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

### ఎస్పీ ఆర్.గంగాధరరావు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసిన, పోస్ట్ చేసిన ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న పిమ్మట గ్రూపుల్లో షేర్ చేయాలి. అలా కాకుండా మెసేజ్లను ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది.అలా కాకుండా పోలీస్ వారి ఆదేశాలను మీరి అవాస్తవమైన, విద్వేషపూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడము. అని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు.

# మన్యం వీరుడు అల్లూరికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని బుధవారంజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు,, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు, ఏఆర్ ఏఎస్పి సత్యనారాయణ తో కలిసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొద్దిసేపు ఆయనను స్మరించుకుంటూ మౌనం వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం ద్వారానే భారత దేశానికి స్వతంత్రం సిద్ధిస్తుందని నమ్మారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం అతి చిన్న వయసులోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా భావించి, 27 సం.ల వయసుకే అమర వీరుడైన యోధుడు అల్లూరి సీతారామరాజు. తెల్ల దొరల దాస్యానికి బలవుతున్న మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడిని ఎదుర్కోవడానికి, గిరిజనులకు అండగా నిలిచి వారిహక్కుల గురించి అవగాహన కల్పించారు. వారిలో ధైర్యాన్ని నింపి, దురలవాట్లకు దూరంచేసి, స్వాతంత్ర పోరాటానికి సిద్ధం చేసి, భారత స్వాతంత్ర చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా వెలుగొంది, బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కోవడంలో చూపిన తెగువ, సాధించిన విజయాలు మనలో ఎంతో ధైర్యాన్ని నింపుతాయి అని, అన్నారు. 1923 జూన్ 23 న భారత దేశానికి స్వాతంత్రం ఇచ్చేవరకు బ్రిటీషు వారిపైన పోరాటం సాగిస్తానని ప్రకటించడం, నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొనడం అనేది, వారిలో వున్న ఆత్మస్థైర్యానికి ప్రతీక అని తెలియ జేశారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని మనందరం ఆదర్శంగా తీసుకుని సమాజంలో అన్యాయానికి గురి అవుతున్న బాధితుల పక్షాన నిలబడి, అశక్తులైన వారికి చట్ట పరిధిలో అండగా ఉండి, ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు.

## కౌలు రైతుల ఆదుకోవాలి

### కౌలు రైతు సంఘం డిమాండ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర వహిస్తున్న కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప జేసి కౌలు రైతులను ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణ రావు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను కూటం ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఉన్నా, లేకపోయినా ప్రతి కౌలు రైతును గ్రామస్థాయిలో గుర్తించి అన్నదాత సుఖీభవ నగదు ను వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. అప్పులు ఊబిలో కూరికిపోయిన కౌలు రైతులను ఆదుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో పంటలు పండించే రైతులకు, కౌలు రైతులకు గిట్టుబాటు ధర అందటం లేదని, కౌలు రైతులకు ఆదాయం సమకూర్చే మినుము పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు లబోదిబో అంటున్నారు అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటలకు బోనసుధర నిర్ణయించి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల పక్ష రైతు సంఘాల సమైక్య ఆధ్వర్యంలో రైతుల పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు కోసం మే 20 తేదీన దేశ వ్యాపితంగా జరిగే ఆందోళన, నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

## దోపిడీలు, దౌర్జన్యాలు, స్కాములు చేసేది వైసీపీ నేతలే



**నందిగామ, మే 7, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకానినగర్‌లో తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం బిసి నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ విధ్వంసం మాత్రమే తెలిసిన వైసిపి నాయకులకు అభివృద్ధి అనేది కనపడకపోవడం పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన విషయం ఏమి కాదు, మీరు ఐదు సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా, శాంతిభద్రతల దృష్ట్యా ఎంతో దారుణంగా చేసి, ఈరోజు ఎన్డీఏ ప్రభుత్వం మహిళల సాధికారతకు తీసుకున్న చర్యలో భాగంగా, కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ప్రారంభించి దాని ద్వారా మహిళలను, ఆర్థికంగా నిలదొక్కుకునేటట్లు చేస్తుంటే, వైఎస్ఆర్సిపి నాయకులకు, ఇదేదో కొత్త లాగా ఉంది, ఎందుకంటే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు, వాళ్లకు ఎలాగూ తెలియవు కాబట్టి, ఇప్పటికైనా, వీళ్లు అభివృద్ధి మీద బురదజల్లే కార్యక్రమం, మానుకోవాలి పై అధికారులకు, మెమోరాండములు ఇవ్వడం కాదు, వీళ్లకు దమ్ము ధైర్యం ఉంటే, వీళ్ళు చేసిన దురాగతాలను బయటపెట్టడానికి తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఎప్పటికైనా సిద్ధంగా ఉంటుంది, ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు తప్పుడు విమర్శలు మానుకోవాలని వైయస్సార్సీపీ బీసీ నాయకులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం కన్వీనర్ పి విజయ కృష్ణ, మనబోతుల శ్రీరామ, కాసర్ల లక్ష్మీనారాయణ, అల్లాడి కోటేశ్వరావు, కే. శ్రీనివాస్ చారి, జెవి శ్రీను, ఎరగాని కోటేశ్వరమ్మ, ఖమ్మం వెంకయ్య, అన్నవరం వెంకటేశ్వరరావు, అన్నం బుచ్చిబాబు, కొంచెం లక్ష్మీనారాయణ, ఆదిమూలం నరేంద్ర,, బిసి నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించిన వైవి.సుబ్బారెడ్డి

**పామర్రు మే 7 మేజర్ న్యూస్ :** పామర్రు లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తలతో నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఆ పార్టీ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి చర్చించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొని సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ కలిసి విలేకరులతో మాట్లాడారు. పామర్రు నియోజకవర్గంలో రైతులు ముఖ్యంగా పడుతున్న ఇబ్బందుల గురించి చర్చించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక నెల రోజుల్లో సంవత్సరం పూర్తవుతోందని, వారు ఇచ్చిన హామీలు పక్కన పెట్టేయటం, హామీలు అమలు చేసే పరిస్థితి తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకి ఎప్పుడు లేదని పేర్కొన్నారు. ఇబ్బందుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడంలో కూడా ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధాన్యం కొనే పరిస్థితి లేక రోజుల తరబడి వేచి చూసిన కొంత మేరకే కొనే పరిస్థితి ఉందన్నారు. మొక్కజొన్న, వేరుశనగ, మినుము రైతులకు గిట్టుబాటు ధర లేదన్నారు. అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే రైతుల సమస్యల పట్ల ఎప్పుడు అప్రమత్తంగా ఉండే వాళ్ళమని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు పెట్టి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడమే కాకుండా గిట్టుబాటు ధర వచ్చే విధంగా అడుగులు వేసేవాళ్లమని పేర్కొన్నారు. మొక్కజొన్న, మినుములు, వరి పంటలను గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వమే కొని రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చిందన్నారు.



ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక అన్ని పంటలు పండించిన రైతులు అందరూ కూడా ఇబ్బందుల్లో ఉన్నారని, తక్షణమే రైతులు పడుతున్న ఇబ్బందులపై ఈ కూటమి ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. అకాల వర్షాల కారణంగా అన్ని పంటలు పండించే రైతులు చాలా నష్టపోయారన్నారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలో అయితే పొగాకు రైతులు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగిందని పేర్కొన్నారు. ఎక్కడ చూసినా ఇసుక, మట్టి దోపిడీ జరుగుతుందని, ఎక్కడ ఏం జరుగుతున్నా అధికారులు కూడా పట్టించుకోని పరిస్థితిని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక, మట్టి మాఫియాలను అరికట్టాలని లేకుంటే తన పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట పడతామని హెచ్చరించారు.




## చలివేంద్రాన్ని ప్రారంభించిన మండలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వాసవీ మాత జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం, కొల్లిపర బదరి వెంకట నారాయణ మెమోరియల్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటరులో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యువ నాయకులు మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవీ మాత చిత్రపటానికి పూలమాల అలంకరించి పూజలు చేసి బాటసారులకు, ఆర్టీసీ ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం అధ్యక్షులు కొల్లిపర రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు విస్సంశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి కోడూరు పవన్ కుమార్, నాయకులు బెజవాడ ధన సురేష్, దేసు శేషగిరిరావు, భద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు మండలంలోని కానూరు పంచాయతీలో కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ చిన కానూరు చెరువు, పెద కానూరు దేవుడి చెరువులో జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 372 మంది ఉపాధి హామీ కూలీలకు తగు సూచనలు చేశారు. వారు చేస్తున్న పనులకు సంబంధించిన మస్టర్లను పరిశీలించారు. పి.రాము,బొమ్మిడి ఏడుకొండలు,గోపు వెంకట రమణ, బొలిశెట్టి నాని, మోపిదేవి కృష్ణ, బోట్ల వెంకటేశ్వరరావు, ఆముదాల పల్లి వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ బోట్ల రాజేష్ పాల్గొన్నారు.

## భారత సాయుధ దళాల పట్ల గర్వంగా ఉంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పహల్గంలో అమాయకులపై దాడికి జవాబే ఆపరేషన్ సింధూర్. దేశంపై దాడికి జవాబు ఇవ్వాలని మోడీ ప్రభుత్వం సంకల్పించింది. ఉగ్రవాదాన్ని మూలాల నుంచి పెకిలించడానికి కూటమి కట్టుబడి ఉంది. మన సాయుధ దళాలను చూసి గర్విస్తున్నాను. అని కొనకళ్ల నారాయణరావు అన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**పెదపారుపూడి మే 7 మేజర్ న్యూస్:** ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో అమ్మవారి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వాసవి మాత 4642వ జయంతి వేడుకలలో మండల పరిధిలోని ఆర్యవైశ్యులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మవారి యొక్క విశిష్టతను పూజారులు భక్తులకు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ఊరు, మండలం, రాష్ట్రం, దేశం సస్యశ్యామలంగా ఉండాలని ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఆకాంక్షించారు.

## నందిగామలో అగ్ని ప్రమాదాల పై మాక్ డ్రిల్

**నందిగామ, మే 7, మేజర్ న్యూస్ :** రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ అధ్యక్షతన ఫైర్ సిబ్బందితో విప్పత్తుల సమయంలో తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి మోక్ డ్రిల్ల్ నిర్వహించారు. ఈ మోక్ డ్రిల్‌లో ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలు, వరదలు, ఇతర విపత్తుల సమయలో ప్రజలు ముందుగా తీసుకోవాల్సిన జాగ్రతల గురించి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు- చర్యల గురించి వివరించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు. వరదల సమయంలో ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రమాదం జరిగితే ముందుగా పాటించవలసిన చర్యల గురించి తెలిపారు. విపత్తుల సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఫైర్ ఆఫీసర్ రమేష్, నందిగామ తహసీల్దార్ సురేష్, నందిగామ మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, నందిగామ, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# మౌలికసదుపాయాలు కల్పనకు టీడీపీ అధిక ప్రాధాన్యత

## 18వ డివిజన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గద్దె రామ మోహన్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించడానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి అధిక ప్రాధాన్యత ఇస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. బుధవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ రాణి తోట వాటర్ ట్యాంక్ ఏరియాలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ పర్యటించారు. అనంతరం సూమారు రూ.3 కోట్ల వ్యయంతో వాటర్ ట్యాంక్, రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ శంకుస్థాపన చేశారు. అనంతరం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో చూసినా వాటర్ ట్యాంకులు, ఎండిఓ ఆఫీసు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా ఇతర ఏ నిర్మాణాలు చూసినా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే నిర్మాణం చేశామని చెప్పారు. మహిళలకు స్వయం ఉపాధి కోసం టైలరింగ్లో శిక్షణ ఇచ్చి వారి స్వయం ఉపాధి కల్పించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వేల సంఖ్యలో మహిళలకు టైలరింగ్ లో శిక్షణతో పాటు వారికి ఉచితంగా కుట్టు మిషన్లను కూడా అందించి వారి జీవనోపాధిని మెరుగుపరిచామని అన్నారు. సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసి చూపిస్తున్నారని అన్నారు. రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వసహకారంతో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో తలపాటి ప్రసాద్, పత్తి రామారావు, కొక్కిరి తిరుపతయ్య, పగడాల వెంకటేశ్వర రెడ్డి, ముని పోలిపల్లి, గంద్ర రాజు, వేముల వెంకటేష్, మర్రి రమణ, గద్దె రమేష్, ఈఈసామ్రాజ్యం కార్పొరేషన్ ఏఈ నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన వైట్ గోల్డ్ షోరూమ్





**విజయవాడ మేజర్ న్యూస్ :** బందరు రోడ్డులోని కళానికేతన్ ఎదురుగా వైట్ గోల్డ్ సంస్థ కార్యాలయం ప్రారంభోత్సవం ఉత్సాహంగా సాగింది. సంస్థ సేల్స్ హెడ్ మిథున్ కుమర్ శెట్టి, సేల్స్ మేనేజర్ సల్మా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పాత, వాడకానికి లేని బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడంలో వైట్ గోల్డ్ నిపుణత కలిగిన సంస్థ అని తెలిపారు. కేవలం 30 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే నగదును అందిస్తుందన్నారు. 2017 లో బెంగుళూరులో ప్రారంభమైన వైట్ గోల్డ్ సంస్థ అంచెలంచెలుగా విస్తృతం చేస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు విజయ వాడలో షోరూమ్ ను ప్రారంబించామన్నారు. ఆర్థిక అవసరాల సమయంలో బంగారం విక్ర యించదలచిన వారికి గౌరవ ప్రదమైన పద్దతులతో కూడిన తేలికపాటి మార్గాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. చెల్లింపుల ప్రక్రియలో అత్యున్నత స్థాయి నమ్మకాన్ని నిర్ధారించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామన్నారు. ప్రారంభోత్సవంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## నందిగామ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు

నందిగామ, మే 7, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రథం సెంటర్ నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వ హించారు. పహాల్గములో ఉగ్రవాదులు భారతీయులను 28 మందిని చంపిన విషయం విధితమే. ఈరోజు ఉగ్రవాదులను మట్టుపెట్టి ఇండియన్ ఆర్మీ వారి సత్తా చాటారు. ఈ సందర్భంగా జిందాబాద్ ఇండియన్ ఆర్మీ అంటూ జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారతదేశ ప్రధానమంత్రికి హార్దిక శుభాకాంక్షలు చెప్తూ. పాకిస్తాన్ డౌన్ డౌన్. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరును. భారతదేశానికి అప్పగించాలని ఇండియన్ ఆర్మీకి జై జైలు పలుకుతూ. మిగతా ఉగ్రవాదులను కూడా మట్టు పెట్టాలని. భారతదేశంలో ఉన్న పాకిస్తానీలు గాని బంగ్లాదేశ్ గాని వారు ఎవరైనా ఉంటే వారిని తక్షణమే వారి కుటుంబాలు చుట్టాలతో సహా వెనక్కి పంపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, కొకన్వీనర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు. పట్టణ అధ్యక్షులు మునగంటి కామేశ్వరరావు, మీడియా ఇంచార్జ్ బండారు కేదార్నాథ్ శర్మ, కొత్త సాంబశివరావు. ఊటుకూరు సత్యనారాయణ గుప్తా, బుర్రవెంకటరావు, గోనెల సత్యనారాయణ, కట్కూరు సుందర్రావు, బాదర్ల ఆంజనేయులు, అన్నవరపు రమణ, గంటా వెంకట్రావు, దీవి రామాచారి, వెంకటేశ్వరరావు వాచస్పతి. వందేమాతరం అశోకు, మురుమూరి శివ, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు



**నందిగామ, మే 7, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీపురం లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో వాసవి మాత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మారం వెంకటేశ్వరావు వనమా బుల్లెబ్బాయి,, ఊటుకూరు వెంకట సత్యనారాయణ గుప్తా,నకరికంటి నరేష్, పారేపల్లి సాయిబాబు లా పర్యవేక్షణలో బుధవారం ఆలయ అర్చకులు మణికంఠ పాండే ఆధ్వర్యంలోవాసవి మాతకు సుప్రభాతం గణపతి పూజ, అష్టోత్తర కలశ స్థాపన..108 కలశాలతో సుగంధ ద్రవ్యాలతో వాసవి మాత మూలవర్లకు తిరువంజనం, కుంకుమార్చనలు లక్షమల్లెలార్చన వేదమంత్రోచ్చారణ నడుమ వేదక్తంగా జరిగాయి. సాయంత్రం లలితా విష్ణు జ్ఞాన వాహిని మహిళా మండలి సభ్యులచే లలితా విష్ణు పారాయణం భక్తి గీతాలు పవళింపు సేవలుపూజలు తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు ప్రదర్శించిన ధైర్యం, త్యాగం, దేశభక్తి అందరికీ మార్గదర్శకం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర, అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య పోరాటంలో తన ప్రాణాలను అర్పించి, దేశానికి అపూర్వమైన స్ఫూర్తినిచ్చిన మహానుభావుడు. దేశభక్తి, ధైర్యసాహసాల పరాకాష్ఠగా నిలిచిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. నేటి యువత అతని స్ఫూర్తిని అనుసరించి దేశసేవలోకి ముందుకు రావాలని, ప్రజల సేవ చేయడం ద్వారా నిజమైన దేశభక్తిని చాటాలని ఆమె పిలుపునిచ్చారు. కమి షనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు మన దేశ చరిత్ర లో స్వాతంత్ర్య సమరయోధుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారు. అతని ధై ర్యం, త్యాగం, దేశభక్తి మనకు ఎప్పటికీ పాఠాలుగా ఉంటాయి. అటువంటి మహానుభావుడికి నివాళులు అర్పించడం గర్వకారణం అన్నారు. ఈ కార్య క్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజినీ ర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, అకౌంట్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి, ఇతర వీఎంసీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు. వారు కూడా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు సమర్పించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.







18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999